తెలంగాణ జీవితాన్ని, సమాజాన్ని, కలలని ప్రతిఫలించే సృజనాత్మక సాహిత్యం, సంస్కృతిని, చరిత్రని ప్రతిబింబించే వ్యాసాలు, విశ్లేషించే పరిశోధన – ఏదైనా సరే మీకు వీలైనది రాసి మాకు అందచేయాల్సిందని తెలంగాణ రచయితలకు, కళాకారులకు, పరిశోధకులకు, సాహిత్యకారులకు, మేధావులకు, మేము సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నం. *అట్లే గతంల ప్రచురించబడ్డ వాటిని కూడా మా దృష్టికి తేవాల్సిందని, మీ వద్ద ఉంటే మాతో పంచుకోవలసిందని మా విన్నపం.* ఇప్పటికే తెలంగాణ పత్రికలయిన "*సోయి*", "*తెలంగాణ టైమ్స్*", "*మన తెలంగాణ*" లని వెబ్‌సైటుల ఉంచినం. అట్లే ఇంకా ఇతర తెలంగాణ పత్రికలని కూడా మా దృష్టికి తెస్తే పొందుపరిచే ప్రయత్నం చేస్తం.

తెలంగాణ గొంతు ప్రపంచవ్యాప్తంగా వినిపించెటట్టు చెయ్యాలె అనే మా ప్రయత్నానికి మీ సహాయ సహకారాలని, హృదయపూర్వకమైన చేయూతను ఇవ్వాలని అర్థిస్తున్నం.

## ఎం పంపాలె ? ఎట్ల పంపాలె ?

- తెలంగాణకి సంబంధించింది ఏదైనా పంపొచ్చు
- అచ్చు రూపంల ఉన్న పుస్తకాలు, రచనలు ఏవి ఉన్నా జిరాక్స్ తీసి ఒక సెట్ మాకు పోస్టల పంపోచ్చు (ఫోటోలు తప్ప మిగిలియి)
- ఇంటర్‌నెట్ సౌకర్యం ఉన్నోళ్లు మాకు ఈ discover.telangana@gmail.com Email ID కి మీ రచనలు, బొమ్మలు, ఆడియో, విడియోలు, పాటలు, అభిప్రాయాలు, సలహాలు, విమర్శలు పంపొచ్చు. (మిగిలిన వివరాలు సైట్‌ల చూడంరి)
- ఇంటర్‌నెట్ సౌకర్యం లేనోళ్లు ఈ కింది అడ్రస్‌కు మీ రచనలు పోస్ట్ చెయ్యోచ్చు.

## మీ రచనలు పంపవలసిన చిరునామా


**Discover Telangana,**
Muvva Nest, 2E, 2nd Floor,
(Besides Bhasker Model High School),
Nizampet Road, Kukatpally,
Hyderabad-500072 (A.P)


**ఈ వెబ్‌సైట్లను చూడండి:**

http://soyi.discover-telangana.org
http://times.discover-telangana.org
http://mana.discover-telangana.org

## ఇంకా ఎట్ల సాయంజెయ్యొచ్చు ?

ముందు చెప్పినట్టు ఈ ప్రయత్నం మా ఒక్కరి తోటి కాదు. మన ఈ వెబ్‌సైటును ఇంకా ముందుకు తీసుకపోనీకి చురుకైన వాలంటీర్లు ముందుకు రావాలె. మీలో ఉన్న చిన్న నైపుణ్యమైనా మాకు ఎంతో సాయం చేస్తది. వివరాలకు వెబ్‌సైటును చూడండి, లేకపోతె మాకు ఈమైల్ చెయ్యండి.

మమ్మల్ని సంప్రదించవలసిన *Email ID*
discover.telangana@gmail.com


Design
japes
http://japes.wordpress.com


let's...
# DISCOVER TELANGANA

http://discover-telangana.org

**రాండ్రి !**

**తెలంగాణను తెలుసుకుందాం !!**

**వినిపిద్దాం !! బతికిద్దాం !!**

## ఏందిది ?

తెలంగాణ దోస్తులారా!

ఇవాళ్ళ తెలంగాణ ఒక ప్రాంతీయ రాజకీయ ఆకాంక్షగా మాత్రమే కాక, ఒక బలమైన సాంస్కృతిక అస్తిత్వ నినాదంగా కూడ ముందుకొచ్చింది. దశాబ్దాలుగా అవహేళనకు, అణచివేతకు, అసమానతలకు గురయితున్న తెలంగాణా భాషా సంస్కృతులు సగర్వంగా తలెత్తుకుని తమ ప్రత్యేకతను, అస్తిత్వాన్ని ప్రకటిస్తున్నయి. 'మీదీ ఒక భాషేనా! మీదీ ఒక సంస్కృతేనా!' అని ఛీత్కరించిన వలసవాదుల సాంఘిక దురహంకారాన్ని సవాలు చేస్తూ, తెలంగాణ ప్రజలు తమ భాష గొప్పదనాన్ని, సంస్కృతి సమున్నతత్వాన్ని రొమ్ము విరుచుకు ముందుకు తెస్తున్నరు.

భాషపరంగా, సంస్కృతి పరంగా ఇన్నాళ్ళూ తీవ్రమైన ఆత్మన్యూనతకు లోనయిన మనం, మరోసారి మనని మనం కనుక్కొని మన అస్తిత్వాన్ని ఖరారు చేసుకుంటున్న గొప్ప చారిత్రిక సందర్భం ఇది. ఈ సందర్భంల ప్రతి తెలంగాణ వాసి ప్రతిస్పందించాల్సిన అవసరం ఎంతయిన ఉన్నది. నైజాం నిరంకుశత్వం కింద నలిగినా, ఉర్దూ భాషలోని తీయదనాన్ని మన భాషలకి అలుముకుని ఎట్లా స్వంతం చేసుకున్నమో, వలసవాదులు కుట్రపూరితంగా మనని వ్యవసాయానికి దూరం చేసి కరువు కాటకాల పాల్జేసినా, ఎట్లా ఆత్మీయతా అనుబంధాలను మన సంస్కృతిగా నిలబెట్టుకున్నమో ప్రపంచానికి తెలియ చెయ్యాల్సి ఉన్నది.

మనకి అద్భుత చరిత్ర ఉన్నదని, అద్వితీయమైన సంస్కృతి మన గడ్డ మీద అలరారిందని, మరెవరికీ తీసిపోనంతగ అత్యంత బలంగ భావావేశాలని ప్రకటించే శక్తి మన భాషకున్నదని నలుదిక్కుల చాటిచెప్పాలె. ఈ సందర్భంగా గతాన్ని, అందుల మన భవిష్యత్తుకి ఉపయోగపడే దాన్ని వెలికి తీయాలె. 'మీ తెలంగాణలో కవులే లేరు' అనే తీవ్రమయిన అపవాదు మోపిన వలసవాదుల దురహంకారాన్ని చివరి ఊపిరి వరకు సవాలు చేసిన కాళోజీ మనకు స్ఫూర్తి కావాలె.

## అయితె ఏం చెయ్యాలె ?

మన తెలంగాణల కవులు, గొప్ప గాయకులు, కథకులు, నవలాకారులు, విమర్శకులు, ఇంకా అనేక సాహితీ సాంస్కృతిక రంగాలల్ల నిష్ణాతులైన ఉద్దండులెందరో ఉన్నరు. వాళ్ళు సృష్టించిన అమోఘమైన సాహితీ సాంస్కృతిక సంపద వారసత్వం మనకున్నది. అయితే ఆ సంపదను వెలికి తీసి ప్రపంచానికి చాటిచెప్పాల్సిన ఆవశ్యకత మునుపటికన్న ఎక్కువగ ఇవ్వాళ్ళ మనముందున్నది. ఈ సంపదనూ, వారసత్వాన్నీ దేశదేశాలల్ల ఉన్న తెలంగాణ వాసులకు అందచెయ్యడానికి ఇంటర్నెట్ మంచి మీడియాగా మనకు ఉపయోగపడుతుంది. ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చివేసిన ఇంటర్నెట్‌ను సమర్థవంతంగా వాడుకోవడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణీయులకు మన భాషాసంస్కృతులను, చరిత్రను, వాటి గొప్పదనాన్ని అందచేయవచ్చు. ఒక 'వెనుకబాటుతనానికి' గురయిన మనం మన బలమయిన గొంతుని దశదిశలా వినిపించవచ్చు.

అందుకని మన భాషా సంస్కృతులని ఎలుగెత్తడానికి www.discover-telangana.org అనే వెబ్‌సైటుని ప్రారంభించినం. ఈ వెబ్ సైటుల తెలంగాణకు సంబంధించిన ఎటువంటి సాహిత్య సాంస్కృతిక అంశమైనా పొందుపర్చాలనేది మా కోరిక. తెలంగాణకు చెందిన, తెలంగాణను ప్రతిఫలించే, సాహిత్యం, పత్రికలు, వ్యాసాలు, పుస్తకాలు, కళలు, సాంస్కృతిక అంశాలు, చరిత్ర - ఏదయినా సరే ఈ వెబ్‌సైటు ద్వారా అందరికి అందచేయాలనేదే మా ప్రయత్నం. *ఈ వెబ్‌సైటును తెలంగాణ విజ్ఞాన సర్వస్వంగా తీర్చిదిద్దాలనేది మా ఆకాంక్ష.*

అయితే ఈ ప్రయత్నం మా ఒక్కరి వల్ల సాధ్యం కాదు. తెలంగాణ సాహితీ సంస్కృతులకోసం నిలబడే అనేక తెలంగాణ వాసుల సహాయ సహకారాలు లేకుండా ఇది సాధ్యం కాదు. మీకు అందుబాటులకొచ్చిన, మీ దృష్టిలకొచ్చిన తెలంగాణ సాహితీ, సాంస్కృతిక, చారిత్రిక అంశాలకు సంబంధించినయి ఏవయినా దయచేసి మాకు అందచేయండి. మేము వాటిని వెబ్‌సైటుల పొందుపరుస్తం.